

భద్రాచలంలో ఏమి జరుగుతోంది?

శివపరివారమును తొలగించే యత్నం చేశారు

- రాముని పేరే మార్చేశారు
- సీతారామచంద్రుల గోత్రప్రవరాలు మార్చేశారు
- సీతారాముల కల్యాణం జరుగుటలేదు
- భద్రాద్రిలో వ్యవస్థనంతను మార్చేస్తున్నారు

వ్యవస్థలో జరుగుతున్న ఘోరాలు తెలుసుకోండి

విషయం - శివపరివారమును తొలగించే యత్నం చేశారు

అనంతరం వారి దృష్టి గోపురంపై ఉన్న శివపరివారం మీద పడింది. నిర్నిమిత్తంగా ఆ శిలామూర్తులను తొలగించటం సాధ్యం కాదు. గర్భాలయం కొలతలు మార్చాలని ఆలోచన చేశారు. గర్భాలయాన్నే మార్చేటట్లయితే ఆ ముసుగులో తక్కిన నిర్మాణాలనుకూడ మార్చివేసే వీలు కలుగుతుంది. కాబట్టి ఈ రహస్య అజండతో 1960 లో ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నారు. ప్రజలలో వీరి పన్నాగమెరిగిన ఒక వర్గం దానిని ప్రతి ఘటించింది. వాదప్రతివాదాలు పత్రికలకు, శాసనసభకు పాకాయి. తుదకు వ్యవహారం శ్రీ కంచి కామకోటి శంకరాచార్య స్వామికి నివేదించి, వారి తీర్పును ఉభయపక్షాలూ అంగీకరించాలని నిర్ణయించారు. ఎస్. టి.జి. వరదాచార్యులవారు కంచి వెళ్ళి, తమ వాదాన్ని వినిపించి వచ్చారు. దివ్యదృష్టి కలిగిన పరమాచార్యుల వారు ఇక్కడివారి ఆంతర్యాలను గ్రహించి ఉంటారు. ఆలయం కొలతలను మార్చవలసిన అవసరం లేదని వారు సూటిగా తేల్చిచెప్పారు. ముందు స్వామివారి మాటను వింటామన్నవారే, పరమాచార్యుల నిర్ణయం వెలువడిన తదుపరి తమ మాటను మార్చి అద్వైత మత ప్రవర్తకులైన కామకోటి శంకరాచార్యుల జోక్యం కూడదనేశారు. అంతటితో ఆగక ఆ వ్యవహారాన్ని హైకోర్టుకు లాగారు. కోర్టులో వారి వాదం నెగ్గలేదు. ఒక అద్భుతం

జరిగి ఆ వరదాచార్యులుగారు, వారి కుమారులే ఆ అద్వైత స్వామివారినే మేనాలో ఉంచి స్వయంగా మేనా మోశారు. (నడిచే దైవం - శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య).



దక్షిణామూర్తి



పార్వతీపరమేశ్వరులు, నంది



గణపతి



నాగేంద్రుడు

ప్రస్తుతం ఆలయాన్ని వైభవంగా తీర్చడం కోసం ప్రభుత్వం కొన్ని కోట్లు కేటాయించడం ఆనందదాయకం. ఆ నెపంతో రామదాసు చేసిన హరిహరాద్వైత వ్యవస్థను పూర్తిగా తుడిచి వేయకుండ చూసుకోవాలి. ఎందుకంటే ఆ ఆలయాన్ని విల్లిపుత్తూరు, శ్రీరంగం, శ్రీముష్ణంలా మారుస్తామని శ్రీ చినజియర్ స్వామివారు ప్రకటించారు. ఆలయం తెలంగాణా సంస్కృతి నుండి దూరమైపోయి శివ సంబంధం తుడిచి వేయబడవచ్చు. వారు ఏమి చేసినా మనం నోరుమూసుకొని ఉండటమే వారి విజృంభణకు కారణం. అలా మనము పరోక్షంగా అన్యాయం చేస్తున్నట్లే. ఇక్కడ పీకిన శివలింగాన్ని పున: ప్రతిష్ఠించ గలిగితే ఇక వాళ్ళు శివపరివారం జోలికి రారు. కాబట్టి వెంటనే శివభక్తులు జాగరూకులై భద్రాద్రి ఈశ్వర పరివారాన్ని రక్షించుకోవాలి. భక్తులంతా ముందుకు రావాలి.

For complete details, please visit sribhadradri.blogspot.com